# మత్స్య సంవర్ధనం (చేపల పెంపకం)

1. చేపల పెంపకాన్ని ఏమని పిలుస్తారు?

జ. మత్స్య సంవర్ధనం

2. చేపల మాంసంలో మాంసకృతుల శాతం?

జ. 15 – 20

3. చేప మాంసంలో ఏయే విటమిన్లు లభిస్తాయి?

జ. విటమిన్ –ఎ, డి

4. ఎర్రమోసు చేప శాస్త్రీయ నామం?

జ. సిర్రినస్ మృగేలి

5. పెద్ద బొచ్చె చేప శాస్త్రీయ నామం?

జ. సిప్రినస్ కార్పియో

6. మట్టగిడస చేప శాస్త్రీయ నామం?

జ. చెన్న పంక్టేటా

7. కొన్ని మంచినీటి చేపలకు ఉదాహరణలు?

జ. బొచ్చె, వాలుగ, మట్టగిడస

8. కొన్ని సముద్రపు చేపలకు ఉదాహరణలు?

జ. పొలస, సొర, వానమట్ట

9. పొలస చేప శాస్త్రీయ నామం?

జ. హిల్సా హిల్సా

10. సొర చేప శాస్త్రీయ నామం, బొచ్చె చేప శాస్త్రీయ నామం?

జ. 'స్కాలియోడాన్', 'కట్ల కట్ల'

11. సముద్రాల్లో ఎక్కువ సంఖ్యలో చేపలను పట్టడానికి ఎటువంటి వలలను ఉపయోగిస్తారు?

జ. నైలాన్

12. ఒకే పరిమాణంలో, ఒకే రకమైన చేపలను అధికంగా పెంచడాన్ని ఏమంటారు?

జ. మత్స్య వ్యవసాయం లేదా మత్స్య సంవర్ధనం

13. వ్యవసాయదారుల రెండో పంటగా దేనిని చెప్పొచ్చు?

జ. చేపల పెంపకం

14. మత్స్య పరిశ్రమల్లో చేపలను పెంచడానికి ఎన్ని దశలుంటాయి?

జ. రెండు

15. చేపల సహజ స్థావరాలుగా వేటిని చెప్పొచ్చు?

జ. నదులు

16. సాధారణంగా చేపలు గుడ్లను ఎక్కడ పెడతాయి?

జ. నదుల్లో పారే నీటిలో

17. చేపలు ఏ కాలంలో గుడ్లు పెడతాయి?

జ. వానాకాలం

18. వానాకాలం ముందు గుడ్లు పెట్టే పెద్ద చేపలను ఏమంటారు?

జ. లీడర్స్

19. అప్పుడే గుడ్ల నుంచి బయటకు వచ్చిన చిన్న చేపలను ఏమంటారు?

జ. స్పాన్

20. ఏ గ్రంథి స్రావాన్ని గుడ్లు పెట్టే చేపలకు ఎక్కిస్తారు?

జ. పీయూష గ్రంథి స్రావాన్ని

21. మగ చేపలు శుక్రాన్ని విడుదల చేసేట్లు చేసేది?

జ. పియూష గ్రంథి స్రావం

22. మగ చేప నుంచి విడుదలయ్యే శుక్రాన్ని ఏమంటారు?

జ. మిల్ట్

23. చేప గుడ్లను సేకరించిన తర్వాత వాటిని ఎక్కడ ఉంచుతారు?

జ. ఇంక్యుబేటర్లు

24. చేపలను పెంచడానికి వినియోగించే కుంటలను ఏమంటారు?

జ. నర్సరీ, రియరింగ్, స్టాకింగ్

25. నర్సరీ కుంటలోని చేపల సైజు?

జ. 5.6 నుంచి 30 మి.మి

26. రియరింగ్ కుంట ఎంతలోతు ఉంటుంది?

జ. రెండు మీటర్లు

27. 100 మి.మి నుంచి పూర్తి సైజు చేపలను పెంచడానికి ఏ కుంటలను ఉపయోగిస్తారు?

జ. స్టాకింగ్ కుంట

28. చేపలను పెంచడానికి వినియోగించే కుంటలకు ఏ నేల సరైంది?

జ. రేగడి నేల

29. నీటి మీద తేలుతూ ఉండే జంతువులు, మొక్కలను ఏమంటారు?

జ. ప్లవకాలు

30. కుంటల్లో పెంచే చేపలకు ఆహారంగా వేటిని ఉపయోగిస్తారు?

జ. ఆయిల్ కేక్, వరి తవుడు(గానుగ చెక్క)

31. చేపలు కుంటలో ఎక్కువ సంఖ్యలో గుంపులుగా చేరకుండా చూడటాన్ని ఏమంటారు?

జ. కారియింగ్ కెపాసిటి ఆఫ్ పాండ్

32. కుంటల్లోని కలుపు మొక్కలను తొలగించడానికి ఏ రకం చేపలు సమర్థమైనవి?

జ. టిలాపియం మోసాంబిక, సైప్రినస్ కార్పియో

33. ఓ కుంటలో ఒకే రకం చేపలను పెంచడాన్ని ఏమంటారు?

జ. మోనోకల్చర్

34. పాలికల్చర్ లేదా కాంపోజిట్ కల్చర్ అంటే?

జ. ఒకటి కంటే ఎక్కువ రకాల చేపలను పెంచడం

35. అప్పుడే పుట్టిన చేపల మొప్పలు ఏవిధంగా ఉంటాయి?

జ. ఎర్రగా

36. చేపలను నిల్వ ఉంచి రవాణా చేయడానికి ఎంత నిష్పత్తిలో చేపలను, ఐసు పొడిని ఉంచాలి?

జ. 1:1 నిష్పత్తిలో ఏకాంతరంగా, పొరలుగా

37. చేపలను విషపూరితాలుగా చేసే బాక్టీరియా?

జ. క్లోస్ట్రిడియమ్ బాటు లీనమ్